# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక


సంపుటి: 2 | సంచిక: 357 | పేజీలు: 5 | వెల: రూ.4/- | మంగళవారం12 ఆగస్టు 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## ఎయిర్ ఇండియా విమానంలో హైటెన్షన్..

### గంటపాటు లోపలే చిక్కుకున్న ప్రయాణికులు

న్యూఢిల్లీ, ఆగస్టు 11 (నమస్తే ఉదయం):

ఎయిర్ ఇండియా విమానంలో ప్రయాణికులకు ఊహించని చేదు అనుభవం ఎదురైంది. ఢిల్లీ నుంచి రాయ్‌పూర్ చేరుకున్న విమానం ల్యాండ్ అయ్యాక డోర్ తెరుచుకోకపోవడంతో, ఓ ఎమ్మెల్యే సహా సుమారు 160 మంది ప్రయాణికులు గంటకు పైగా విమానంలోనే చిక్కుకుపోయారు. ఈ ఘటన ఆదివారం రాత్రి రాయ్‌పూర్‌లోని స్వామి వివేకానంద విమానాశ్రయంలో తీవ్ర గందరగోళానికి దారితీసింది. వివరాల్లోకి వెళితే.. ఎయిర్ ఇండియాకు చెందిన ఏఐ 2797 విమానం ఆదివారం రాత్రి 8:15 గంటలకు ఢిల్లీలో బయలుదేరి, రాత్రి 10:05 గంటలకు రాయ్‌పూర్‌లో సురక్షితంగా ల్యాండ్ అయింది. అయితే, ల్యాండింగ్ అనంతరం విమానం డోర్ తెరుచుకోవడంలో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో ప్రయాణికులు బయటకు రాలేకపోయారు.



# సీఎం రేవంత్‌తో పీసీసీ చీఫ్ భేటీ

### బీసీ రిజర్వేషన్లు, తాజా రాజకీయాలపై చర్చ

హైదరాబాద్, ఆగస్టు 11 (ప్రభాత ఉదయం)

తాజా రీజకాయ పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. బిసి రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై గంటన్నరకుపైగా సాగిన సమావేశంలో పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారని తెలుస్తోంది. అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంపై నేతలిద్దరూ మాట్లాడుకున్నారు. ఈ నెల 16 లేదా 17 తేదీల్లో పీసీసీ, పీఏసీ భేటీ ఉండే అవకాశం ఉంది. ఈ సమావేశంలో మెజారిటీ-నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని నేతలు నిర్ణయించారు. ముఖ్యంగా 42శాతం బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై ఆ సమావేశం లోనే నిర్ణయం తీసుకోనున్నారు. బోర్డు, కార్పొరేషన్ డైరెక్టర్ల పోస్టుల నియామకాలు త్వరగా చేపట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. జనహిత పాదయాత్రలో ప్రజా విజ్ఞప్తుల పరిష్కారాలపై నేతలు చర్చించినట్లు-సమాచారం.

# 60 ఏళ్ల ఆదాయపు పన్ను చట్టానికి స్వస్తి



### ప్రతిపక్షాల తీవ్ర నిరసనల మధ్య లోక్‌సభలో రెండు కీలక ఆర్థిక బిల్లులు పాస్

### మూజువాణి ఓటుతో ఆదాయపు పన్ను బిల్లు, పన్నుల చట్టాల సవరణ బిల్లుకు ఆమోదం

### ఆరు దశాబ్దాల నాటి 1961 ఆదాయపు పన్ను చట్టం స్థానంలో కొత్త చట్టం

### ఎన్నికల జాబితాల ప్రత్యేక సవరణను వ్యతిరేకిస్తూ విపక్షాల ఆందోళన

న్యూఢిల్లీ, ఆగస్టు 11 (ప్రభాత ఉదయం)

ప్రతిపక్ష సభ్యుల తీవ్ర నిరసనలు, నినాదాల మధ్యే కేంద్ర ప్రభుత్వం రెండు కీలక ఆర్థిక బిల్లులను లోక్‌సభలో ఆమోదింపజేసుకుంది. సోమవారం సభలో తీవ్ర గందరగోళం నెలకొన్నప్పటికీ, ఆదాయపు పన్ను బిల్లు-2025, పన్నుల చట్టాల (సవరణ) బిల్లు-2025 మూజువాణి ఓటుతో ఆమోదం పొందాయి. ఎన్నికల జాబితాల ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వ్యతిరేకిస్తూ విపక్షాలు ఆందోళనకు దిగాయి. సోమవారం సాయంత్రం 4 గంటలకు సభ ప్రారంభమైన వెంటనే, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రెండు బిల్లులను ప్రవేశపెట్టారు. అదే సమయంలో ప్రతిపక్ష సభ్యులు “ఓట్ల దొంగతనం ఆపండి”, “ఎస్ఐఆర్ వాపస్ తీసుకోండి” అంటూ నినాదాలతో

..మిగతా 2లో



### ఓట్ల చోరీ, ఎస్ఐఆర్‌పై

## విపక్ష నేతల ర్యాలీ

### పార్లమెంట్ వద్ద ఉద్రిక్తత

### బిహార్ ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా - రాహుల్ గాంధీ నేతృత్వంలో పార్లమెంట్ నుంచి ఈసీ కార్యాలయానికి ఇండియా కూటమి నేతల ర్యాలీ

### అడ్డుకున్న పోలీసులు- పార్లమెంట్ వద్ద తీవ్ర ఉద్రిక్తత

న్యూఢిల్లీ, ఆగస్టు 11 (ప్రభాత ఉదయం)

బిహార్‌లో చేపట్టిన (ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తూ రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి నేతలు పార్లమెంట్ నుంచి ఎన్నికల కమిషన్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని, ఇకనైనా ఓట్ల చోరీ జరగకుండా చూడాలని విపక్ష నేతలు డిమాండ్ చేశారు. బిహార్‌లో చేసిన ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్)ను నిరసిస్తూ చేపట్టిన ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, శరద్ పవార్ సహా ప్రతిపక్ష ఎంపీలు పాల్గొన్నారు. పార్లమెంట్ మకర్ ద్వార్ వద్ద నిరసన ప్రారంభించే ముందు, వారంతా జాతీయ గీతాన్ని ఆలపించారు. అయితే ర్యాలీగా వెళ్తున్న వీళ్లను ట్రాన్స్‌పోర్ట్ భవన్ వద్ద పోలీసులు అడ్డగించారు. విపక్ష నేతల ర్యాలీకి ఎలాంటి అనుమతి లేదని దిల్లీ పోలీసులు చెప్పారు. దీంతో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ‘ఎస్ఐఆర్’, ‘ఓట్ చోరీ’ ప్లకార్డ్‌లు, బ్యానర్లు పట్టుకొని విపక్ష నేతలు నినాదాలు

..మిగతా 2లో

### సివిల్స్ ప్రిపేర్ అవుతున్న వారికి

# ప్రభుత్వం అండ

### రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం’ పథకం ద్వారా సాయం

### మెయిన్స్‌కు ఎంపికైన వారికి లక్ష చెక్కు అందించిన భట్టి



హైదరాబాద్, ఆగస్టు 11 (ప్రభాత ఉదయం)

సివిల్స్‌కు సన్నద్ధమయ్యే వారికి ఎంతో కొంత సాయం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం కింద సివిల్స్-2025లో మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులకు రూ.లక్ష చెక్కులను మంత్రి కోమటిరెడ్డితో కలిసి ఆయన పంపిణీ చేశారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం ద్వారా అభ్యర్థులకు సాయం అందిస్తామన్నారు. ఈ పథకాన్ని విజయవంతంగా రెండో సంవత్సరం అమలుచేస్తున్నామన్నారు. సివిల్స్ అభ్యర్థులు పరీక్షలకు

..మిగతా 2లో



## సీఎం రేవంత్ రెడ్డికి ఊరట

### ఎన్నికల కేసును కొట్టివేసిన హైకోర్టు

హైదరాబాద్, ఆగస్టు 11 (ప్రభాత ఉదయం)

సిఎం రేవంత్‌రెడ్డిపై నమోద్కెన కేసును తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. 2019 అక్టోబర్‌లో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పీఎస్‌లో ఆయనపై కేసు నమోద్కెంది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని నమోద్కెన ఈ కేసును కొట్టేయాలని రేవంత్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ కె.లక్ష్మణ్ కేసును కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలావుంటే రేవంత్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ- కేసు

..మిగతా 2లో



### మేడిగడ్డ లాంటి సంఘటనలు

## పునరావృతం కాకుండా చర్యలు

### కాళేశ్వరం ప్రాజెక్టుపై డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదికే ముఖ్యం

### స్పీకర్ పరిధిలో ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారం

### మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

కరీంనగర్, ఆగస్టు 11 (ప్రభాత ఉదయం)

మేడిగడ్డ ప్రాజెక్ట్ లాంటి సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక ఆధారంగా ముందుకెళ్తామని తెలిపారు. మేడిగడ్డ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై సిట్ దర్యాప్తు చేస్తోందన్నారు. ఈ కేసులో ఎవరెవరిని విచారణకి పిలవాలన్నది సిట్ అధికారులే నిర్ణయిస్తారని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ విచారణలో రాజకీయ జోక్యం లేదని స్పష్టత ఇచ్చారు. ఫోన్

..మిగతా 2లో

# 60 ఏళ్ల ఆదాయపు పన్ను చట్టానికి స్వస్తి

మొదటి పేజీ తరువాయి...

హోరెత్తించారు. ఈ గందరగోళం నడుమనే స్పీకర్ స్థానంలో ఉన్న సంధ్యా రాయ్ బిల్లులపై ఓటింగ్ ప్రక్రియను పూర్తి చేశారు.

### 60 ఏళ్ల చట్టం స్థానంలో కొత్త బిల్లు

కొత్తగా ఆమోదం పొందిన ఆదాయపు పన్ను బిల్లు, 2025, గత ఆరు దశాబ్దాలుగా అమల్లో ఉన్న 1961 నాటి చట్టం స్థానంలోకి రానుంది. బీజేపీ ఎంపీ బైజయంత్ పండా నేతృత్వంలోని పార్లమెంటరీ సెలెక్ట్ కమిటీ చేసిన 285 సిఫార్సులను ఈ కొత్త బిల్లులో పొందుపరిచారు. ఈ బిల్లు ద్వారా పన్నుల భాషను సరళతరం చేయడం, మినహాయింపులపై స్పష్టత ఇవ్వడం, గృహ రుణంపై వడ్డీ, ప్రామాణిక తగ్గింపులు వంటి విషయాల్లో ఉన్న సందిగ్ధతలను తొలగించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కొత్త చట్టం 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తుందని ప్రభుత్వం ప్రకటించింది.
పన్నుల చట్టాల సవరణ బిల్లులో కీలక మార్పులు
దీంతో పాటు ఆమోదం పొందిన పన్నుల చట్టాల (సవరణ) బిల్లు ద్వారా పలు సంస్కరణలు చేపట్టారు. యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ (యూపీఎస్) చందాదారులకు కూడా న్యూ పెన్షన్ స్కీమ్ (ఎన్‌పీఎస్) తరహాలోనే పన్ను మినహాయింపులు వర్తింపజేయనున్నారు. అలాగే, భారత్‌లో పెట్టుబడులు పెట్టే సౌదీ అరేబియాకు చెందిన పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్‌కు ప్రత్యక్ష పన్నుల నుంచి ఉపశమనం కల్పించారు. ఆదాయపు పన్ను సోదాల కేసుల్లో బ్లాక్ అసెస్‌మెంట్‌కు సంబంధించిన నిబంధనలను కూడా ఈ బిల్లు ద్వారా క్రమబద్ధీకరించారు.
బిల్లుల ఆమోదం అనంతరం కూడా ప్రతిపక్షాల ఆందోళనలు కొనసాగడంతో సభను మంగళవారానికి వాయిదా వేశారు. మరోవైపు, యువతలో అధికమవుతున్న మొబైల్ ఫోన్ల వాడకం, ఇంటర్నెట్‌లో అశ్లీల సమాచారం వంటి అంశాలపై చర్చల అనంతరం రాజ్యసభ కూడా వాయిదా పడింది.

## ఎన్నికల కమిషన్‌కి భాధ్యతలు గుర్తు చేస్తే
# దేశ ద్రోహులు అవుతామా..?

**దేశంలోని పలు రాష్టాలలో ఎన్నికల సంఘం (ఈసీ) తో కలసి బీజేపీ ఓట్ల చోరీకి పాల్పడింది**

**లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసే " ఓట్ చోరీ " పోరాటంలో యువత, ప్రజలు భాగస్వామ్యం కావాలి :**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పిలుపు**



కూకట్‌పల్లి, ఆగస్టు 11 (ప్రభాత ఉదయం) ఎన్నికల కమిషన్ నిర్లక్ష్య ధోరణికి వ్యతిరేకంగా లోక్ సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఓట్ చోరీ " ప్రజా ఉద్యమంకి మద్దతుగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం సోమవారం గాంధీ భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం సత్యం శ్రీరంగం మాట్లాడుతూ... సాక్ష్యాధారాలతో సహా ప్రతిపక్ష నేత చెప్పిన భారత ఎన్నికల సంఘం మాత్రం రాహుల్ గాంధీపై ఒక రాజకీయ పార్టీల అనుమానాల్ని వ్యక్తం చేస్తుంది అని అన్నారు. సుమోటోగా తీసుకోవాల్సిందిపోయి, లిఖిత పూర్వక ఫిర్యాదుతో పాటు ఆధారాలు సమర్పించమంటుంది అని, ఇక్కడే ఈసీ నిబద్ధతపై దేశ ప్రజల్లో అనుమానాలు కలిగిస్తున్నాయి అన్నారు. రాహుల్ గాంధీ ప్రెస్ కాన్ఫరెన్స్ లో ఓట్ల దొంగతనానికి ఆధారాలు ఇచ్చారు. అంకెలతో సహా సాక్ష్యాధారాలను జాతిముందుంచారు అని అన్నారు. ఆధారాలు ఇవ్వడానికి వేరే మార్గం ఏమిటి? దేశం మొత్తం ఓటర్ల జాబితాను స్కాన్ చేస్తూ, ఎన్నికల కమిషన్ కు ఆధారాలు ఇస్తూ ఉంటే, ఎన్నికల కమిషన్ పని ఏమిటి? ఎన్నికల కమిషన్ తన బాధ్యతను నిర్వర్తించాలి అని అన్నారు. ఓ వైపు ప్రజల్లో, ప్రధాన రాజకీయ పక్షాలలో ఎన్నికల ప్రక్రియపై, అది నిర్వహించే సంస్థపై అనేక అనుమానాలు ఉన్నపుడు వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత ఈసీదే అని అన్నారు. ప్రజా సామ్య వ్యవస్థలో ఓటు అనేది చాల ముఖ్యమైనది అలాంటి ఓటుని కూడా ఈ బీజేపీ పాలనలో స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునే పరిస్థితి కూడా లేదు అని కళ్ళకి కట్టినట్టుగా రాహుల్ గాంధీ ప్రెసెంటేషన్ ఇవ్వడం జరిగింది అన్నారు. రాజ్యాంగం గొప్ప పత్రం అయినప్పటికీ, దాని విజయం దానిని అమలు చేసే వారి ఉద్దేశాలు, చర్యలపై ఆధారపడి ఉంటుందని అంబేద్కర్ విశ్వసించారు. వారు దానిని దుర్వినియోగం చేసినా లేదా నిర్లక్ష్యం చేసినా, రాజ్యాంగం బలహీనపడవచ్చు. 1949లో రాజ్యాంగ సభలో తన చివరి ప్రసంగంలో, " రాజ్యాంగం ఎంత మంచిదైనా, దానిని అమలు చేసేవారు చెడ్డవారైతే, అది చెడ్డదే అవుతుంది, రాజ్యాంగం ఎంత చెడ్డదైనా, దానిని అమలు చేసేవారు మంచివారైతే, అది మంచిదే అవుతుంది " అని ఆయన నొక్కి చెప్పారు అని అన్నారు. ఈ దేశంలో నియంతృతంగా పరిపాలిస్తున్న భారతీయ జనతా పార్టీ విధానాలను ఎండగడుతున్నాడు అని, భారతీయ జనతా పార్టీ 11 సంవత్సరాలు వ్యవస్థల్ని చిన్నాభిన్నం చేస్తుంటే, వ్యవస్థల్ని భ్రష్టు పట్టిస్తుంటే చూసి తట్టుకోలేక ప్రధాన ప్రతి పక్ష నాయకుడిగా ప్రశ్నిస్తున్నాడు, మిమ్మలిని ప్రశ్నిచడమే తప్పా? ఇది ఏవిధంగా న్యాయం, ఇది ఏవిధంగా ధర్మం? వందకి వంద శాతం మా ఆరోపణలో నిజం ఉంది అని అన్నారు. దేశంలోని పలు రాష్టాలలో ఎన్నికల సంఘం ఈసీ తో కలసి బీజేపీ ఓట్ల చోరీకి పాల్పడిందన్నారు. దేశ వ్యాప్తంగా కూడా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు భారత దేశ పార్లమెంట్ లో ప్రధాన ప్రతి పక్ష నేతగా రాహుల్ గాంధీ ఎలక్షన్ కమిషన్ చేస్తున్న అరాచకాలమీద దేశ వ్యాప్తంగా కూడా పోరాటానికి పిలుపుని ఇచ్చారు. దీనికి మద్దతుగా మన ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ఈ పోరాటంలో మాతో చేరండి అని అన్నారు.



## అనురాగాలకు ఆప్యాయతలకు
# రక్షాబంధన్ ప్రతీక

జనగామ, ఆగష్టు 11 (ప్రభాత ఉదయం)నీకు నేను ఉన్నాను అనే ధైర్యాన్ని సంకల్ప బలాన్ని ఇచ్చే రక్షాబంధన్ కులమతాలకు భిన్నంగా మమతానురాగాలను పంచుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. రక్షాబంధన్ పురస్కరించుకొని సోమవారం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల సదన్ చిన్నారులు జిల్లా కలెక్టర్ కు రాఖీలు కట్టి స్వీట్స్ అందించారు. అదే విధంగా చిన్నారులు భవిష్యత్ లో విద్యలో రాణించాలని చాక్లెట్ లు పంచుతూ...నోట్ పుస్తకాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మీకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆత్మవిశ్వాసంతో మనోధైర్యంతో ఉన్నత విద్యలు అభ్యసించి నిర్ధేశించుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని చౌడేశ్వరి శాఖ సిబ్బంది బాల సదనం చిన్నారులు పాల్గొన్నారు




## నులిపురుగుల బారిన పడకుండా
# ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్**

కూకట్‌పల్లి, ఆగస్టు 11 (ప్రభాత ఉదయం)జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ప్రభుత్వ పాఠశాలలో 1 నుండి 19 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు నులి పురుగుల నివారణ కొరకు ఉచిత మందులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేతులమీదుగా ఎల్లమ్మబండ ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ల ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్, డాక్టర్లు మాట్లాడుతూ నులి పురుగులు చాలా ప్రమాదకరమైనవి, పిల్లలు అపరిశుభ్రమైన ప్రదేశాల్లో ఎక్కువగా ఆటలు ఆడటం, మల విసర్జన ద్వారా నులి పురుగులు వ్యాప్తిచెందే అవకాశాలున్నాయని అన్నారు. ఈ నులి పురుగుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే ఉత్తమం అన్నారు. అలాగే భోజనం చేసే ముందు తప్పకుండా చేతులు శుభ్రంగా కడుక్కోవాలి, పరిశుభ్రమైన నీటిని తాగాలి అని అన్నారు. పిల్లలందరూ వైద్య నిపుణులు, ఉపాధ్యాయులు చెప్పినవి శ్రద్ధగా విని ఆరోగ్యంగా ఉండలని తెలియచేసారు. కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, గుడ్ల శ్రీనివాస్, డాక్టర్లు డి.మౌనిక, సుజీలీల, కృష్ణవేణి, సంతోషి, రాజ్యలక్ష్మి, శిశిరేఖ, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రకారమే
# ఇళ్ల నిర్మాణాలు జరగాలి

**లబ్ధిదారులు ఆర్థిక భారాన్ని పెంచుకోవద్దు**

**రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్**



జనగామ, ఆగష్టు 11 (ప్రభాత ఉదయం): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతమయ్యేలా చూడాలని, ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రకారమే ఇళ్ల నిర్మాణాలు జరగాలని, లబ్ధిదారులు ఆర్థిక భారాన్ని పెంచుకోవద్దనిరాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్ అన్నారు. జిల్లా లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి ని, అలాగే క్షేత్ర స్థాయి లో ఎదురయ్యే సమస్య లను సోమవారం ఎండీ పరిశీలించారు. ముందుగా నిడిగొండ గ్రామం లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి.... పలు విషయాలను అడిగారు. ఇళ్లను ఎప్పుడు ప్రారంభించారు, ఇసుక, మొరం తదితర విషయాల్లో ఏమైన సమస్య లు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు లబ్ధిదారులకు ఆర్థిక భారం తగ్గాలంటే, నిబంధనల ప్రకారమే ఇళ్ల నిర్మాణాలు జరగాలని సూచించారు. ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రకారమే ఇళ్ల నిర్మాణాలు జరిగేలా అధికారులు చూడాలని, తద్వారా లబ్ధిదారులకు ఆర్థిక భారం తగ్గుతుందని సూచించారు. అనంతరం కలెక్టరెట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి ఎంపీడీఓ, హౌసింగ్ ఏ ఈ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల పురోగతి పైన, క్షేత్ర స్థాయి లో సమస్య లు ఏమైన ఉన్నాయా అని ఎండీ వీపీ గౌతమ్ రివ్యూ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా 5745 ఇళ్లకు మంజూరు ఇవ్వగా.. ఇప్పటి వరకు 4560 ఇల్లు గ్రౌండింగ్ అయ్యాయని.. 1999 బెస్మెంట్ లెవల్, 274 రూఫ్ లెవల్, 166 స్లాబ్ లెవల్ వరకు ఇళ్ల నిర్మాణం అయ్యయన్నారు. ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో సందర్శన చేస్తూ... ఇసుక, కంకర తదితర మెటీరియల్ విషయం లో లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా తగు చర్యలు తీసుకున్నమన్నారు. అనంతరం హౌసింగ్ ఎండీ మాట్లాడుతూ... హౌసింగ్ అధికారులు తహసిల్దార్, ఎంపీడీవోలతో సమన్వయము చేసుకుంటూ...ఉచితంగా ఇసుక టోకెన్ లు అందిస్తు.. పురోగతి ని సమీక్షించాలన్నారు .కంకర, ఐరన్, సిమెంటు, ఇటుకలు ఇతర సామాగ్రి నిర్ణిత ధరలకే అందించేలా మండల స్థాయి ధరల నియంత్రణ కమిటీ ఏప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు . మేస్త్రీలు కూడా నిర్ధారిత రుసుమును మాత్రమే తీసుకునేలా చూడాలన్నారు క్షేత్రస్థాయిలో తలెత్తుతున్న సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. లబ్ధిదారుల ఆధార్ నెంబర్ కు లింక్ అయిన బ్యాంక్ ఖాతాలోకి దశల వారీగా బిల్లు మొత్తం జమవుతుందన్నారు .సిబ్బంది కొరత సమస్య ను ఎండీ దృష్టి కి తీసుకెళ్లగా... ప్రతీ 500 ఇళ్ళకి ఒక ఏ ఈ ఉండేలా త్వరలోనే కేటాయిస్తామన్నారు. కలెక్టరెట్ కి వచ్చిన ఎండీ ముందుగా ప్రవేశం లో ఉన్న ఫోటో గ్యాలరీ ని సందర్శించి జిల్లా కి సంబందించిన అన్ని రకాల సమాచారాన్ని ఫోటో ల రూపంలో చక్కగా ఆరెంజ్ చేసారని అభినందించారు. ఈ సమావేశం లో హౌసింగ్ పీడీ మాతృ నాయక్, అన్ని మండలాల ఎంపీడీఓ లు, ఏ.ఈ లు పాల్గొన్నారు.

# ఓట్ల చోరీ, ఎస్ఐఆర్‌పై విపక్ష నేతల ర్యాలీ

మొదటి పేజీ తరువాయి...

చేశారు. నిరసన ర్యాలీకి నేతృత్వం వహిస్తున్న రాహుల్ గాంధీతో పాటు ప్రియాంక గాంధీ, సంజయ్ రౌత్, సాగరికా ఘోస్ సహా పలువురు విపక్ష ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

### బారికేడ్లు ఎక్కి నిరసన

ఈ ర్యాలీలో పాల్గొన్నవారిలో టీఆర్ బాలు(డీఎంకే), సంజయ్ రౌత్ (శివసేన-యూబీటీ), డెరెక్ ఓబ్రియాన్ (టీఎంసీ), కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, అఖిలేశ్ యాదవ్ (సమాజ్‌వాదీ) సహా ఆర్జేడీ, వామపక్ష పార్టీల నేతలు కూడా పాల్గొన్నారు.
టీఎంసీ ఎంపీలు మహువా మొయిత్రా, సుష్మితా సేన్, అఖిలేశ్ యాదవ్ బారికేడ్లను ఎక్కి ఎస్ఐఆర్‌ను వెనక్కు తీసుకోవాలని, ఓట్ల చోరీని అడ్డుకోవాలని డిమాండ్ చేస్తూ, పోస్టర్లు పట్టుకుని నినాదాలు చేశారు.
కొందరు ఎంపీలు "ఎస్ఐఆర్ ం ఓట్ల చోరీ = ప్రజాస్వామ్యం కూనీ" అనే బ్యానర్లు పట్టుకుని నిరసన తెలిపారు. ఈసీ, బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వంతో కలిసి ఓట్ల చోరీకి పాల్పడిందంటూ ఆరోపణలు చేశారు.
రాహుల్ గాంధీ గతంలో ఇలాంటి ఆరోపణలు చేయగా, వాటిని ఈసీ తిరస్కరించిన విషయం తెలిసిందే.
జులై 21న పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి బిహార్ ఎస్ఐఆర్‌పై చర్చించాలని విపక్షాలు డిమాండ్ చేస్తూనే ఉన్నాయి.

## మేడిగడ్డ లాంటి సంఘటనలు
# పునరావృతం కాకుండా చర్యలు

మొదటి పేజీ తరువాయి...

ట్యాపింగ్‌పై అధికారులే విచారణ చేస్తున్నారని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్‌తో లోపాయికారిగా ఒప్పందం చేసుకుందని విమర్శించారు. తమ మేనిఫేస్టో లోనే కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జ్యూడీషనల్ ఎంక్వైరీ వేస్తామని చెప్పామని.. అన్నట్లుగానే వేశామని గుర్తుచేశారు. సోమవారంమంత్రి శ్రీధర్ బాబు కరీంనగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు విరీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ వ్యవస్థలపై తమకు నమ్మకం ఉందని ఉద్ఘాటించారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్రపతి వద్ద పెండిరగ్‌లో ఉందని చెప్పుకొచ్చారు. జంతర్ మంతర్ వద్ద తమ నిరసన ధర్నాకు బీజేపీ ఎంపీలు ఎందుకు మద్దతు పలకలేదని ప్రశ్నించారు. బీసీల గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడితే జనం నమ్ముతారా అని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణకు ఎవరినీ పిలవాలన్నది సిట్ అధికారులే నిర్ణయిస్తారని వెల్లడిరచారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నిర్ణయం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌దేనని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై తుది నిర్ణయం స్పీకర్‌దేనని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్రపతి, కేంద్రం వద్ద పెండిరగ్‌లో ఉందని తెలిపారు. రాష్ట్రానికి చెందిన ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు బీసీ బిల్లులను ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం జంతర్ మంతర్ వద్ద నిరసన దీక్షకు బీజేపీ ఎందుకు మద్దతు తెలపలేదు..? ఆ పార్టీ ఎంపీలు ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు. అలాంటిది ఈరోజు బీసీల గురించి ప్రతిపక్షాలు మాట్లాడితే నమ్ముతారా అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లతోనే ముందుకు పోతామని స్పష్టం చేశారు.

# సివిల్స్ ప్రిపేర్ అవుతున్న వారికి ప్రభుత్వం అండ

మొదటి పేజీ తరువాయి...

సిద్ధమయ్యేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా సాయం అందించడానికి సిద్ధంగా ఉందని చెప్పారు. ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదని, సమాజానికి అందించే ఓ బాధ్యత అనిభట్టి విక్రమార్క అన్నారు. మానవ వనరులు అత్యంత బలమైన పెట్టుబడి అని, మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగపడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన అని తెలిపారు. గతేడాది అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారని, 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలన్నారు. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుందని పేర్కొన్నారు. నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలని డిప్యూటీ- సీఎం భట్టి సూచించారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్- 2024 విజేతలకు సన్మాన కార్యక్రమం జరిగింది. మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగ పడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన. సివిల్స్‌కి ప్రిపేర్ అవుతున్న వాళ్లకు ఎంతో కొంత సాయం అందించాలని మేం ప్రయత్నం చేస్తున్నాం. మొత్తం సాయం కాకపోయినా.. కొంత మీకు అండగా ఉండాలని అభయ హస్తం ఇస్తున్నాం. మెయిన్స్‌కు వెళ్తున్న వారికి లక్ష సాయం చేస్తున్నాం, కొంత కొచింంచ్‌కి ఉపయోగ పడుతుందని ప్రభుత్వ ఆలోచన. లాస్ట్ ఇయర్ అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారు. 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలి. సివిల్ సర్వెంట్‌ల సమావేశాల్లో కొందరు ఐఏఎస్‌లను రోల్ మోడల్‌గా చెప్తారు. మాధవరావు, ఎస్ఆర్ శంకరన్ లాంటి వాళ్లను ఇప్పటికీ గుర్తు పెట్టుకుంటాం. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుంది. ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదు.. సమాజానికి అందించే బాధ్యత. నిస్సహాయకులకు సేవ చేయడం లక్షయంగా పెట్టు-కోవాలి. అప్పుడే ప్రభుత్వ లక్షయాలు సక్సెస్ అవుతాయి. మాకు ఎంత చేయాలి అని ఉన్నా.. ఐఏఎస్‌లలో నిబద్ధత లేకుంటే లక్ష్యం చేరుకోలేం. శంకరన్ లాంటి వాళ్లు సంక్షేమ శాఖల్లో పని చేశారు. మిషన్ లాగ పని చేస్తే.. ప్రజలు కూడా మిషన్ లాగే మర్చిపోతారు. సవాళ్లను అధిగమించి లక్ష్యం సాధించండని డిప్యూటీ- సీఎం భట్టి సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ నుంచి.. ఇవాళ సివిల్స్‌కి వెళ్లే వారి వరకు అందరికీ ప్రభుత్వం సహకారం అందిస్తున్నాం. 55 యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణకి ఇప్పటికే టెండర్లు పిలిచాము. రైతు కొడుకు రైతే అవుతున్నాడు. మేము ఐదేళ్లు.. పదేళ్లు పదవుల్లో ఉంటాం. సివిల్స్ సాధించి మీరు ప్రజల సేవలో ఉండండి. కాన్ఫిడెన్స్‌తో సివిల్స్ ప్రిపేర్ అవ్వాలి. డిల్లీలో నా క్వార్టర్స్‌ను చదువుకునే వారికే ఇచ్చా. నా క్వార్టర్స్‌లో ఉండి చదువుకున్న ఇద్దరు ఇప్పుడు నా జిల్లాలోనే సర్వీసులో ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు.

# సీఎం రేవంత్ రెడ్డికి ఊరట

మొదటి పేజీ తరువాయి...

దాఖలు చేసిన పిటిషనర్ పెద్దిరాజుకు సుప్రీంకోర్టు అక్షింతలు వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమి భట్టాచార్యకు అఫిడవిట్ రూపంలో క్షమాపణలు చెప్పాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఆదేశించింది. రేవంత్‌రెడ్డిపై పెద్దిరాజు దాఖలు చేసిన కేసును గతంలో తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. ఆ కేసును నాగ్‌పూర్ బెంచ్‌కు బదిలీ చేయాలని సుప్రీంకోర్టులో పెద్దిరాజు ట్రాన్స్‌ఫర్ పిటిషన్ దాఖలు చేశారు. అందులో హైకోర్టు న్యాయమూర్తిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. పిటిషన్ డ్రాఫ్ట్ చేసిన ఏఓఆర్, పెద్దిరాజుపై సీజేఐ ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమి భట్టాచార్యకు క్షమాపణలు చెప్పాలని తెలిపింది. క్షమాపణ చెపుతూ దాఖలు చేసే అఫిడవిట్‌పై నిర్ణయాన్ని జస్టిస్ మౌసమి భట్టాచార్యకు వదిలేసింది. వారం రోజుల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని పెద్దిరాజుకు ఆదేశాలు ఇచ్చింది. తదుపరి విచారణను సుప్రీంకోర్టు నాలుగు వారాలకు వాయిదా వేసింది.

# 115వ ఫోకార్స్ సభ్యులు, అధికారులు

బుద్వేల్, ఆగస్టు 11 (ప్రభాత ఉదయం) దేశ ప్రజలకు పౌష్టికాహార భద్రతను అందించడంతో పాటు వ్యవసాయం రంగంలో స్వయం సమృద్ధి సాదించే దిశలో యువ వ్యవసాయ శాస్త్రవేత్తలు పరిశోధనలు చేపట్టాలని సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ సభ్యులు, డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ (డేర్) మాజీ ప్రత్యేక కార్యదర్శి డాక్టర్ చబిలేంద్ర రౌల్ అన్నారు. అగ్రికల్చరల్ సైంటిస్ట్ రిక్రూట్మెంట్ బోర్డు (ఏ ఎస్ ఆర్ బీ ) ద్వారా ఎంపికై దేశంలోని వివిధ ప్రాంతాలలో నియమితులైన యువ వ్యవసాయ శాస్త్రవేత్తలకు రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ (నార్మ్) లో మూడు నెలల పాటు నిర్వహించే ఫౌండేషన్ కోర్స్ ఫర్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సర్వీసెస్ (ఫోకార్స్) 115వ బ్యాచ్ ప్రారంబోత్సవంలో సోమవారం ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ శిక్షణ లో 108 మంది యువ శాస్త్రవేత్తలు పాల్గొంటుండగా, వారిలో 73 మంది పురుషులు, 35 మంది మహిళలు ఉన్నారు. వీరు 22 రాష్ట్రాలలో 35 వ్యవసాయ విభాగాలలో పనిచేస్తారు. డాక్టర్ చబిలేంద్ర రౌల్ మాట్లాడుతూ, 1966లో జరిగిన ఇండియా, పాకిస్తాన్ యుద్ధం తర్వాత భారత్ లో ఏర్పడిన ఆహార కొరత ను తీర్చడానికి వ్యవసాయ శాస్త్రవేత్తలు చూపిన చొరవ ప్రత్యేకమైనదన్నారు. నేడు దేశంలో ఆహార ఉత్పత్తులలో అత్యున్నతమైన ప్రగతి సాదించగలిగామంటే అది శాస్త్రవేత్తల కృ షే అన్నారు. భారత్ బాస్మతి రైస్ లాంటి అహార ఉ త్పత్తుల ఎగుమతుల ద్వారా సంవత్సరానికి 16 బిలియన్ డాలర్లను సమకూర్చుకోగలుగున్నామన్నారు. వాతావరణ మార్పుల నేపద్యంలో మెరుగైన పరిశోధనలు చేపట్టి భారత్ ను వ్యవసాయ రంగంలో మరింత బలోపేతం చేయడానికి యువ శాస్త్రవేత్తలు నడుం బిగించాలన్నారు. అందుకోసం 16 గంటల పాటు పనిచేయడానికి సిద్ధంగా ఉండాలన్నారు. సహజ వనరులను పరిరక్షించుకోవడంపై దృష్టి సారించాలన్నారు. భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (ఫిషరీస్ సైన్స్, అగ్రికల్చరల్ ఎడ్యుకేషన్) డాక్టర్ జోయ్ కృష్ణ జెనా మాట్లాడుతూ, 33సంవత్సరాల క్రితం తాను ఇలాంటి ఫోకార్స్ శిక్షణలో పాల్గొన్నానన్నారు. ప్రస్తుతం శిక్షణలో ఉన్న మీరు కష్టపడి ఉన్నత స్థానాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. దేశ ప్రదాని నరేంద్రమోడీ సూచిస్తున్న 2047 వికసిత్ భారత్ సాదించేందుకు కలలు కంటు ముందుకు సాగాలన్నారు. ఫోకార్స్ మొదటి బ్యాచ్ శాస్త్రవేత్తలకు ఆహార సమృద్ధి పై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉండేదని, నేడు ఆ పరిస్థితి లేదని, వ్యవసాయంలో అనేక మార్పులు వచ్చాయని వాటిపైనే మీరు దృష్టి నిలపాలన్నారు. దేశ ప్రజలకు అవసరమయ్యే రకరకాల అహార పదార్థాలు, పూలు, పండ్లు, కూరగాయలు లాంటివి కనుగొనే విధంగా పరిశోదనలు ఉ ండాలన్నారు. రాబోయే తరాలు ఏమి కోరుకుంటున్నారో ఆ దిశలో పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. నేను టాపర్ ను, నేను ఐఏఆర్ ఐ నుంచి వచ్చాను అని మరిచి పోయి ఫోకార్స్ లో నేర్పిస్తున్న ప్రతి అంశాన్ని చక్కగా నేర్చుకుని కొత్త అద్యాయాన్ని ప్రారంభించాలన్నారు. రైతులకు అధిగ దిగుబడులు రావాలని, వ్యవసాయ పరిశోధన సంస్థలకు మంచి పబ్లికేషన్లు రావాలని ఉంటుందని. అన్ని విదాలుగా యువ శాస్త్రవేత్తలు రాణించాలన్నారు. కష్టపడితేనే ఫలితం ఉంటుందన్నారు. యువ శాస్త్రవేత్తలుగా మె ఐదటి ఐదు సంవత్సరాలు చాలా ముఖ్యమైనవన్నారు. గౌరవ అతిధిగా హాజరైన మిసెల్ సైంటిస్ట్, రచయిత, డీఆర్డీఓ విశ్రాంత డైరెక్టర్ అరుణ్ తివారీ మాట్లాడుతూ. దేశానికి వ్యవసాయ శాస్త్రవేత్తలు సంపద లాంటి వారన్నారు. అంకిత భావంతో, గౌరవంతో పనిచేయాలన్నారు. ప్రపం చంలోని వ్యవసాయ పరిశోధన సంస్థలలో ఐసీఏఆర్ కు ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు. పట్టుదల తో పనిచేసి మంచి పేరు సంపాదించుకోవాలన్నారు. కార్యక్రమంలో నార్మ్ యాక్టింగ్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్, కోర్సు సమన్వయ కర్తలు డాక్టర్ ఎం. రమేశ్ నాయక్, డాక్టర్ డి దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.





యువ వ్యవసాయ శాస్త్రవేత్తల నుద్దేశించి మాట్లాడుతున్న డాక్టర్ చబిలేంద్ర రౌల్

# శాస్త్రవేత్తలు మీరే దేశానికి మార్గదర్శకులు



బుద్వేల్, ఆగస్టు 11 (ప్రభాత ఉదయం) : భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) ద్వారా నూతనంగా 108 మంది వ్యవసాయ శాస్త్రవేత్తలుగా ఎంపిక కాగా అందులో ఐదుగురు తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు ఉన్నారు. రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ (నార్మ్) లో మూడు నెలల పాటు ఇచ్చే ఫౌండేషన్ కోర్సు శిక్షణలో పాల్గొంటున్న వారిని సోమవారం ఆంధ్రజ్యోతి పలుకరించింది. ఈ సందర్భంగా వారు వ్యవసాయ రంగంలో ఏం చేయబోతున్నారో వివరించారు. తిరుపతి కి చెందిన డాక్టర్ ధర్మతేజ నాలుగు ఉ ద్యోగాలు వదులుకుని వ్యవసాయ రంగం ద్వారా దేశానికి, రైతాంగానికి సేవ చేయాలని అగ్రికల్చరల్ సైంటిస్ట్ రిక్రూట్మెంట్ బోర్డు పరీక్షలు రాసి శాస్త్రవేత్తనయ్యానని తెలిపారు. యువ శాస్త్రవేత్తల గురించి వారి మాటలలోనే...

**పశు సంపద ద్వారా రైతులకు మేలు చేసే పరిశోధనలు చేపడతా : డాక్టర్ అంకిత**



ఉత్తర్ ప్రదేశ్ ఉత్తరప్రదేశ్ లక్నో కు చెందిన డాక్టర్ అంకిత కుటుంబం మొత్తం వెటర్నరీ అఫీసర్లుగా పనిచేసున్నారు. అస్సాం లో బీవీఎస్సీ , ఐవీఆర్ లో ఎంవీఎస్సీ పూర్తి చేసిన డాక్టర్ ఆంకిత ప్రస్తుతం హర్యాన లోని నేషనల్ డైరీ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ లో శాస్త్రవేత్తగా చేరారు. పశు ఉత్పత్తుల నుంచి మానవునికి మేలు చేసే ఉత్పత్తులను తయారు చేయడం ద్వారా రైతులకు, ప్రజలకు మేలు చేసే విదంగా పనిచేస్తానన్నారు. మా కుటుంబంలో నాన్న డాక్టర్ ఎ కె యాదవ్, భర్త డాక్టర్ విజయ్ సింగ్ తో పాటు మరో ముగ్గురు వెటర్నరీ సర్వీసెస్ లోనే ఉ న్నారనన్నారు. అందుకే పాడి రైతులకు మేలు చేసే విధంగా వ్యవసాయ రంగాన్ని ఎంచుకున్నానన్నారు.

**రైతులకు మేలు చేసే అదృష్టం దక్కింది : పురంశెట్టి లావణ్య**

కరీంనగర్ కు చెందిన తనకు అగ్రికల్చర్ ఇంజనీరింగ్ లో పీహెచ్ డీ చేసి కలకత్తాలో శాస్త్రవేత్తగా ఎంపికై రైతులకు సేవ చేసే అవకాశం రావడం సంతోషకరం. వ్యవసాయంలో నీటి వాడకం, తక్కువ నీటితో వ్యవసాయం ఎలా చేయాలో రైతులకు మెళకువలను నేర్పించడానికి కృషి చేసా ను. రైతులకు సేవ చేసే అవకాశం లభించడం సంతోషంగా ఉంది.



**రైతులకు అధిక ఆదాయం వచ్చే దిశలో పరిశోదనలు చేపడుతా : డాక్టర్ జి.పి సందీప్**



చిత్తూర్ జిల్లా కు చెందిన డాక్టర్ జి.పి సందీప్ చిన్నప్పటి నుంచి క్రీడలలో బాగా రాణించేవారు. హైదరాబాద్ హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ లో ప్రాధమిక విద్య పూర్తి చేశారు. అర్చరీ లో జాతీయ స్థాయిలో ఆరు బంగారు పతకాలు సాదించిన సందీప్ అగ్రికల్చరల్ ఎక్స్ టెన్షన్ లో పీహెచ్ డీ పూర్తి చేశారు. తల్లిదండ్రులు క్రిష్ణకుమారి, పట్టాభి లు ఇద్దరు టీచర్లు కావడంతో వారి ప్రోత్సాహంతో బాగా చదువుకుని ఏఎస్ఆర్బీ పరీక్షలు రాసి యువ శాస్త్రవేత్తగా ఎంపికైనాడు. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ లోని ఝాన్సీ లో గల అగ్రికల్చరల్ ఫారెస్ట్రీ విభాగంలో యువ శాస్త్రవేత్తగా చేరారు. మెట్ట పొలాలలో సైతం వ్యవసాయం చేసుకునే విదంగా పరిశోధనలు చేపట్టి రైతులకు అధిక లాభాలు తెచ్చి పెటే విదంగా కృషి చేస్తానన్నారు.

**వ్యర్థాల నుంచి ఆదాయం సాదించే దిశగా పరిశోధనలు: డాక్టర్ భుక్యా జె :**



నర్సంపేట్ ప్రాంతంలోని చిన్న గ్రామానికి చెందిన డాక్టర్ భుక్యా జె బాపట్ల వ్యవసాయ కళాశాలలో బీటెక్ అగ్రికల్చరల్ పూర్తి చేసి గుజరాత్ లో ఎంటెక్ అగ్రికల్చరల్ చేశారు. రెండు సం వత్సరాల పాటు గీతం క్యాంపస్ లో లెక్చరర్గా విధులు నిర్వహించిన ఆయన ఝార్ఖండ్ లోని రాంచీ లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సెకండరీ అగ్రికల్చర్ లో వేస్ట్ టు వెల్త్ విభాగంలో శాస్త్రవేత్తగా చేరారు. అమ్మ ప్రోత్సహంతో శాస్త్రవేత్తగా ఎదిగిన తాను వ్యవసాయంలో వృదా అవుతున్న వాటి నుంచి రైతులకు ఉ పయోగపడే విధానాలను కనుగొని వారి ఆదాయానికి మార్గాలు వేస్తానని తెలిపారు

**వేరుశనగ లో ఐవోలిక్ యాసిడ్ ఎక్కువ శాతం ఉండే విధంగా పరిశోధనలు డాక్టర్ ధర్మతేజ :**



చిత్తూరు జిల్లా కు చెందిన డాక్టర్ ధర్మతేజ సామాన్య రైతు కుటుంబంలో జన్మించి జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్ లో పీహెచ్ డీ పూర్తి చేశారు. ప్రస్తుతం గుజరాత్ లోని జునాఘడ్ లో గల గ్రౌండ్ నట్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ లో శాస్త్రవేత్తగా చేరారు. వేరుశనగా సాధరణంగా 45శాతం ఐవోలిక్ యాసిడ్ ఉంటుందని, దానిని 80శాతానికి పెంచే పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. ఆ విదానంలో తాను కూడా రైతులకు మేలు చేసే విదంగా పనిచేస్తానన్నారు. వేరుశనగ లో ఎక్కువ ఐవోలిక్ శాతం ఉంటే చెడు కొలస్ట్రాల్ ను తగ్గిస్తుందన్నారు. డాక్టర్ ధర్మతేజ తండ్రి వెంకటేశ్ తనకున్న ఒక ఎకరంలో వ్యవసాయం చేస్తుండగా తల్లి రత్నమ్మ ఆయనకు తోడుగా సహకారం అందిస్తున్నారు. ముగ్గురు పిల్లలలో చిన్నవాడైన ధర్మతేజ ను బాగా చదివించారు. పీలేరు దగ్గరలోని ఏపీ రెసిడెన్సియల్ లో ఇంటర్ పూర్తి చేసిన ఆయన డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హార్టికల్చర్ యూనివర్శిటీ లో బీఎస్సీ హార్టికల్చర్ పూర్తి చేసి, కర్ణాటక లోని దార్వాడ్ లో జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్ లో ఎమ్మెస్సీ హరికల్చర్ పూర్తి చేశాడు. పీహెచ్ డీ డిల్లీలోని ఐఏఆర్ఐ లో చేసిన ఆయనకు వ్యవసాయ శాస్త్రవేతగా రాక ముందు నేషనల్ సీడ్ కార్పోరేషన్ లో సీనియర్ ట్రెనీగా, గుంటూరులోని మేనేజ్మెంట్ ట్రెనింగ్ సెంటర్లో క్వాలిటీ మేనేజర్ గా, ఉద్యాన శాఖలో సెక్షన్ ఆఫీసర్ గా, సెంట్రల్ యూనివర్శిటీ లో ఉ ద్యోగాలు వచ్చాయి. అవన్ని కాదని గుజరాత్ లోని జునాగడ్ లో గ్రౌండ్ నట్ రీసెర్చ్ లో శాస్త్రవేత్తగా రావడంతో చేరడం జరిగిందన్నారు.

**వ్యవసాయ ఫలాలను రైతులకు చేరవేస్తాను: డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి**



అనంతపూర్ కదిరి ప్రాంతానికి చెందిన డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి అగ్రికల్చరల్ ఎక్స్ టెన్షన్ లో పీహెచ్ డీ పూర్తి చేశారు. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ లోని ఐవీఆర్ఐ లో శాస్త్రవేత్తగా చేరారు. వ్యవసాయ పరిశోధన ఫలితాలను రైతులకు చేరవేసి వారి ఆర్థిక అభివృద్ధికి బాటలు వేస్తానన్నారు. పశుపోషణ కు సంబందించిన ఉత్పత్తులు రైతులకు ఏవి మేలు చేస్తాయో తెలుసుకుని అందుకు తగ్గట్లు పనిచేస్తానన్నారు.

# పోచమ్మ తల్లి ఆశీర్వాదంతో వెంకటేష్ కురుమ మరింత ఎదగాలి





వెంకటేష్ కురుమకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న బాబుల్ రెడ్డి నగర్ ఉమ్మడి దేవాలయాల కమిటీ అధ్యక్షులు సెంట్రింగ్ శంకర్ తదితరులు

**ఆలయ కమిటీ అధ్యక్షులు సెంట్రింగ్ శంకర్**

**వెంకటేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శంకర్**

రాజేంద్రనగర్, ఆగస్టు 11 ( ప్రభాత ఉదయం ) నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరితపిస్తూ... సాధారణ కార్యకర్త నుంచి డివిజన్ అధ్యక్షులు స్థాయికి ఎదిగిన వెంకటేష్ కురుమ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని బాబుల్ రెడ్డి నగర్ ఉమ్మడి దేవాలయాల కమిటీ అధ్యక్షులు సెంట్రింగ్ శంకర్ కోరారు. సోమవారం మైలార్ దేవుపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ కుర్మా జన్మదినోత్సవ సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు సెంట్రింగ్ శంకర్ మాట్లాడుతూ..... బాబుల్ రెడ్డి నగర్ లో ఉన్న నల్ల పోచమ్మ తల్లి ఆశీర్వాదంతో వెంకటేష్ కురుమ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆ అమ్మవారిని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. గత మూడు దశాబ్దాలుగా బాబుల్ రెడ్డి నగర్ లో నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల కోసం పనిచేస్తున్న ప్రజా నాయకుడు వెంకటేష్ అని కొనియాడారు. ప్రధానంగా బాబుల్ రెడ్డి నగర్ లో ఆలయాల అభివృద్ధిలో వెంకటేష్ కురుమ పాత్ర మరువలేనిదని తెలిపారు.



శివరాంపల్లి లో గల తలసేమియా సికిల్ సెల్ సొసైటీ ని సందర్శించిన ఆఫ్ఘనిస్తాన్ అట్టా ఫౌండేషన్ సభ్యులు

# తలసేమియ సికిల్ సెల్ సొసైటీని సందర్శించిన అప్ఘనిస్థాన్ అట్టా ఫౌండేషన్ సభ్యులు

బుద్వేల్, ఆగస్టు 11(ప్రభాత ఉదయం): అఫ్ఘానిస్థాన్ కు చెందిన అట్టా వెల్ఫేర్ ఫౌండేషన్ (ఏడబ్ల్యుఎఫ్) సోమవారం శివరాంపల్లిలోని తలసేమియ సికిల్ సొసైటీ ని సందర్శించారు. సం స్థ అందిస్తున్న సేవలను అభినందించారు. ఆఫ్ఘనిస్తాన్ లో తలసేమియ సికిల్ సెల్ సంబందిత వ్యాధులతో బాదపడుతున్న రోగులకు ఇలాంటి సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో వారు శివరాం పల్లి లోని ఈ కేంద్రాన్ని సందర్శించినట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తలసేమియ సికిల్సెల్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ చంద్రకాంత్ అగర్వాల్, నరేశ్ రతి, రత్నవళి, డాక్టర్ సుమన్ జైన్, అలీంబేగ్ లు పాల్గొన్నారు.



పూజలలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

# ధ్వజ స్థంభ పున ప్రతిష్టాపన పూజలు

బుద్వేల్, ఆగస్టు 11(ప్రభాత ఉదయం): మైలార్ దేవుపల్లి డివిజన్ ఆదర్శ కాలనీలో గల శ్రీ అభయాంజనేయ స్వామీ దేవాలయం, శ్రీ శివ పంచముఖ దేవాలయంలో శ్రావణమాసం సం దర్భంగా జరిగిన అష్టోత్తర శతకాభిలేష సహిత మన్యరుద్రావన ధ్వజ స్థంభ పునప్రతిష్టాపన పూజా కార్యక్రమాలలో మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని స్వామి వారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. పూజా కార్యక్రమాలలో బస్తీ నాయకులు లక్ష్మణ్, ఎర్ర కుమారస్వామీ, పున్న క్రిష్ణ, సత్యనారాయణ, సురేష్, పి.రవి, బాల్ రాజ్, శ్రీశైలం, నరేశ్, ఎన్ను శ్రీనివాస్ రెడ్డి, , బబ్లు, ఎన్ను శం కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




ఉప్పర్ పల్లి లోని షెడ్డు ను సీజ్ చేస్తున్న టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీదర్

# అనుమతి లేని షెడ్డు నిర్మాణాన్ని సీజ్ చేసిన అధికారులు

బుద్వేల్ ఆగస్టు 11(ప్రభాత ఉదయం) : ఉప్పర్ పల్లి పిల్లర్ నెంబర్ 192 వద్ద నాలాను అనుకుని అనధికారికంగా నిర్మిస్తున్న భారీ షెడ్డును రాజేంద్రనగర్ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు సీజ్ చేశారు. గతంలో పలుమార్లు నోటీసులు ఇచ్చినప్పటికి సదరు నిర్మాణదారులు స్పందించకపోవడంతో ఏసీపీ శ్రీధర్ ఆధ్వర్యంలో షెడ్డు నిర్మాణం పనులను సోమవారం సీజ్ చేశారు. ఇక మీదట అక్కడ ఎలాంటి పనులు చేపట్టవద్దని సూచించారు. ఈ షెడ్డును అనుకుని వెనుకాల నాలా ఉన్నట్లు స్థానికులు గ్రేటర్ అధికారులకు ఫిర్యాదు చేశారు.

# గ్రేటర్ దక్షిణ మండలం జోనల్ కమిషనర్‌గా సోలిపేట శ్రీనివాస్ రెడ్డికి అదనపు బాధ్యతలు



బుద్వేల్, ఆగస్టు 11(ప్రభాత ఉదయం) : గ్రేటర్ దక్షిణ మండలం జోనల్ కమిషనర్ గా సోలిపేట శ్రీనివాస్ రెడ్డి ని నియమిస్తు గ్రేటర్ కమిషనర్ ఆర్ వి కర్ణన్ సోమవారం ఉ త్తర్వులు జారీ చేశారు. జీహెచ్ఎంసీ దక్షిణ మండలం జోనల్ కమిషనర్ గా పనిచేస్తున్న టి.వెంకన్న ను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డవలప్మెంట్ లో రిపోర్ట్ చేయాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది. సోలిపేట శ్రీనివాస్ రెడీ మూసీ రివర్ ఫ్రంట్ డవలప్మెంట్ కార్పొరేషన్ కు ఎక్జిక్యూటీవ్ డైరెక్టర్ గా ఉన్నారు. ఆయన గతంలో రాజేంద్రనగర్ మన్సిపల్ కమిషనర్, గ్రేటర్ దక్షిణ మండలం జోనల్ కమిషనర్ గా పనిచేసారు.

# స్వాతంత్ర్య దినోత్సవంకి పక్కాగా ఏర్పాట్లు

### వేడుకలు ఘనంగా జరగాలి

### 14 వ తేదీ మద్యాహ్నం వరకు ఏర్పాట్లు పూర్తి కావాలి

### వివిధ శాఖల అధికారులు సమన్వయము గా పని చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



ఆగష్టు 15కు సంబందించిన ఏర్పాట్ల సమావేశం

జనగామ, ఆగష్టు 11(ప్రభాత ఉదయం): ఆగష్టు 15న భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని...వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని కాన్ఫెరెన్స్ హాల్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ పై అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్ తో, ఏసి పి పండరి చేతన్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు జిల్లా కేంద్రంలో భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ధర్మ కంచ మినీ స్టేడియం లో ఘనంగా నిర్వహించుటకు, గ్రౌండ్ ను, డయాస్ ను పోలీస్, రెవెన్యూ అధికారులు చక్కని అలంకరణతో సిద్ధం చేయాలన్నారు.వాతావరణ పరిస్థితి దృష్ట్యా... వర్ష సూచనలు ఉంటే.. కలెక్టరెట్ లో ఏర్పాట్లు చేయాలన్నారు.జనగామ ఆర్డీఓ వేడుకల ఏర్పాట్ల కు ఇంచార్జి గా వ్యవహరిస్తు.. ఇన్విటేషన్ కార్డ్స్ అందరికి అందజేయాలన్నారు.వివిఐపి, విఐపి, స్వాతంత్ర సమర యోధులకు, జిల్లా అధికారులు,మీడియా,విద్యార్థులు , ప్రజలు కూర్చునేందుకు వీలుగా సీటింగ్ ఏర్పాట్లు ఉండేలని.. ఇబ్బందులు తలేత్తకుండ చూడాలన్నారు .డయాస్ పైన ప్రోటోకాల్ ప్రకారం గా కుర్చీలను ఏర్పాటు చేయాలన్నారు.జెండా వందనం, గార్డ్ ఆఫ్ హనర్, పోలీస్ బందోబస్తూ, పార్కింగ్ ఆరెంజ్మెంట్స్ తదితర ఏర్పాట్లు డీసీపీ కి అప్పగించారు. కలెక్టరెట్ లో జెండా వందనం, విధ్యుత్ దీపాల అలంకరణ ఏఓ, స్టేజ్ బ్యారికేడింగ్ ఆర్అండ్బి ఈఈ, డయాస్ ని అందంగా పూలతో అలంకరించాలని జిల్లా ఉద్యనవన శాఖ అధికారి ని,స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించుటకు వీలుగా వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన ప్రగతి సందేశాన్ని తయారు చేయాలని సీపీఓ, డి పి ఆర్ ఓ అధికారులను ఆదేశించారు. మెడికల్ టీమ్, 108 వాహనం ను అందుబాటులో ఉంచాలని డిఎమ్ఎచ్ఓ ని, గ్రౌండ్ క్లీనింగ్, అలాగే శానిటేషన్ చేపించాలని, తాగు నీటిని అందుబాటులో పెట్టాలని, విధ్యుత్ అంతరాయము లేకుండా చూడాలని ఎలక్ట్రిసిటీ డి ఈ కి తెలిపారు.దేశభక్తి గీతాల పైన సాంస్కృతిక కార్యక్రమాలు ఉ ండేలా చూడాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన స్టాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. వర్షాలను దృష్టిలో పెట్టుకొని స్టాల్ లో పెట్టె ఉత్పత్తులు తడిచి నష్ట పోకుండా చూసుకోవాలన్నారు. ఈ సమావేశం లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీ ఓ గోపి రాం, కలెక్టరెట్ ఏఓ శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యాన విశ్వవిద్యాలయంలో జాతీయ సంస్థాగత ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్‌పై తెలంగాణ విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్ల జాతీయ వర్క్‌షాప్



హైదరాబాద్, ఆగస్టు11(ప్రభాత ఉదయం) తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ ప్రధాన కార్యాలయంలో కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం, తెలంగాణ ఉన్నత విద్యా మండలి (%ట+జఎజు%) సంయుక్తంగా నిర్వహించిన ఒక రోజు జాతీయ వర్క్‌షాప్‌లో తెలంగాణ సంస్థలలో విద్యా నైపుణ్యం , పోటీతత్వం కోసం దార్శనికతను హైలైట్ చేస్తూ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్ట రెడ్డి ముఖ్య అతిథి ప్రసంగం చేశారు. అనంతరం తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ డి. రాజి రెడ్డి అధ్యక్ష ఉపన్యాసం చేస్తూ ఉన్నత విద్యలో సంస్థాగత ర్యాంకింగ్, నాణ్యత పెంపుదల యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాల వైస్-ఛాన్సలర్లు సహా విశిష్ట ప్రముఖులు పాల్గొన్నారు. %ట+జఎజు% చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్ట రెడ్డి విస్తరించిన విశ్వవిద్యాలయ లైబ్రరీని ఈ సందర్భంగా ప్రారంభించారు. విద్యార్థులు, అధ్యాపకులు లైబ్రరీ వనరులను సులభంగా డిజిటల్ యాక్సెస్ చేయడానికి "%వీమాఖీ%" మొబైల్ యాప్ (మై లైబ్రరీ ఆన్ ఫింగర్ టిప్స్) ఉపయోగపడుతుందని తెలిపారు. వర్క్‌షాప్‌లో %చీ×=ఖీ% పద్ధతి, ఉత్తమ పద్ధతులపై %చీ×=ఖీ% ర్యాంకింగ్‌పై కన్సల్టెంట్, నిపుణుడు డాక్టర్ కె. వీరాంజనేయులు లోతైన ప్రజెంటేషన్ ఇచ్చారు. అంతర్జాతీయ , జాతీయ సహకారాలు సరిపోకపోవడం, గ్రాడ్యుయేట్ ఉపాధి, ప్లేస్‌మెంట్ డేటాలో అంతరాలు, అధ్యాపక-విద్యార్థి నిష్పత్తి, అధ్యాపక అర్హతలలో మెరుగుదల అవసరం, ర్యాంకింగ్ పారామితులలో ప్రతిబింబించే పరిమిత ఔట్రీచ్, ఇన్‌క్లూజివిటీ చొరవలు మంచి %చీ×=ఖీ% ర్యాంకింగ్‌ను పొందడంలో ఉపయోగపడతాయని ఆయన అన్నారు.

వర్క్‌షాప్ అధ్యాపకులు, పరిశోధకులు అధిక సైటేషన్ ప్రభావంతో %ూజ×/ూఎశీజూబం% ఇండెక్స్డ్ జర్నల్స్‌లో ప్రచురించడానికి ప్రోత్సహించడం, నిధులతో కూడిన ప్రాజెక్టులు, ఇంక్యుబేషన్ సెంటర్లు, పేటెంట్ ఫెసిలిటేషన్ ద్వారా పరిశోధన , ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థలను బలోపేతం చేయడం, విద్యార్థుల మార్పిడి, ఉమ్మడి డిగ్రీలు, సహకార పరిశోధన కోసం అంతర్జాతీయ సహకారాలను ఏర్పాటు చేయడం, ప్లేస్‌మెంట్ కార్యకలాపాలు, పరిశ్రమ సంబంధాలు, పూర్వ విద్యార్థుల నిశ్చితార్థాన్ని మెరుగుపరచడం గురించి సూచించింది. అధ్యాపక-విద్యార్థి నిష్పత్తిని ఉత్తమంగా కొనసాగిస్తూ అధిక అర్హత కలిగిన అధ్యాపకులను నియమించడం, నిలుపుకోవడం, గ్రామీణ మరియు అణగారిన వర్గాలకు ప్రయోజనం చేకూర్చేలా ఔట్రీచ్, సామాజిక బాధ్యత కార్యక్రమాలను విస్తరించడం, ర్యాంకింగ్‌ను మెరుగుపరచడానికి విద్యా సుసంపన్నత కోసం %×జు% ఆధారిత అభ్యాసం, డిజిటల్ లైబ్రరీలు, %మీూజ%లను ఉపయోగించడం, ర్యాంకింగ్‌ను మెరుగుపరచడానికి అవసరమని తెలిపారు.

%ట+జఎజు% వైస్-చైర్మన్ ప్రొఫెసర్ %జు%. పురుషోత్తంబీ %ట+జఎజు% కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్‌బీ %జీచీఖ% వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ %ట%. కిషన్ కుమార్ రెడ్డిబీ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్‌బీ పాలమూరు విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ జి ఎన్ శ్రీనివాస్‌బీ పి వినరసింహారావు వెటర్నరీ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ %వీ%. జ్ఞాన ప్రకాష్‌బీ కాళోజీ నారాయణరావు హెల్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ నంద కుమార్ రెడ్డిబీ డీన్‌లు, రిజిస్ట్రార్లు, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు, యూనివర్సిటీ లైబ్రేరియన్లు, తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఐక్యూఏసీ డైరెక్టర్లు, ఎస్.కె ఎల్ టి జి హెచ్ యు యూనివర్సిటీ అధికారులు, డాక్టర్ ఎ. భగవాన్, రిజిస్ట్రార్, హార్టికల్చర్ డీన్ మరియు స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ జె. చీనా పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా ముందుకెళ్తాం

### పొంగిపొర్లుతున్న డ్రైనేజీ నీరు

### సమస్యను వెంటనే పరిష్కరించండి

### హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి అధికారులకు ఆదేశాలు జారీ చేసిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు



కూకట్‌పల్లి, ఆగస్టు 11 (ప్రభాత ఉదయం) హైదర్ నగర్ డివిజన్ పరిధిలో గల ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. శేర్లింగంపల్లి నియోజక వర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీ లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు డ్రైనేజ్ నీరు పొంగి నిల్వ ఉండటం వలన కాలనీ వాసుల ఇబ్బందిపడుతున్నారని కార్పొరేటర్ దృష్టికి తీసుకుని వచ్చారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ శ్రీనివాసరావు హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి సిబ్బందితో కలసి పరిశీలించి, పనులను వెంటనే మొదలుపెట్టి సమస్య పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ భారీ వర్షాలకు డ్రైనేజ్ నీరు పొంగి నిల్వ ఉండటం వలన కాలనీ వాసుల ఇబ్బందిపడుతున్నారని అన్నారు. ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని, సంతులిత, సమగ్ర అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పేర్కొన్నారు. అదేవిధంగా కాలనీ వాసులు అందరూ కలిసి కాలనీ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని, కాలనీ వాసులందరి సమిష్టి కృషి తో ఆదర్శవంతమైన కాలనీ గా తీర్చిదిద్దుతామని అన్నారు. ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని, డివిజన్ లో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి మేనేజర్ ప్రియాంక, డ్రైనేజ్ సూపర్వైజర్ నరేంద్ర, డివిజన్ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బాలల సంక్షేమం అందరి బాధ్యత

### చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ శివలీల



గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 11(ప్రభాత ఉదయం)బాలల సంక్షేమంపై అందరూ బాధ్యత తీసుకోవాలని 1098 చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ శివలీల అన్నారు.కొండపల్లి గ్రామం గద్వాల మండలం లో మహిళా, శిశు సంక్షేమ శాఖ 1098 చైల్డ్ హెల్ప్ లైన్ ఆధ్వర్యంలో బాలల సంక్షేమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ శివలీల మాట్లాడుతూ బాలల సంక్షేమం కోసం చైల్డ్ హెల్ప్ లైన్ 1098 అను టోల్ ఫ్రీ నెంబర్ దేశవ్యాప్తంగా పనిచేస్తుందని, 24 గంటలు సేవలు అందించే ఉచిత హెల్ప్ లైన్ నెంబర్ అని అన్నారు. పిల్లలు స్వేఛ్చాయుత వాతావరణంలో పెరగాలని ఆకాంక్షించారు. ఆడపిల్లలపై సోదరభావంతో ఉండాలని అన్నారు. బాలల లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2012 గురించి వివరిస్తూ ఈ చ ట్టం బాలలకు రక్షణ కల్పిస్తుందని పేర్కొన్నారు. బాలల సమస్యల పరిష్కా రం కోసం డయల్ 100, 1098కి ఫోన్ చేయాలని సూచించారు. చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేయడం నేరమని, అలాంటి సమాచారం తమకు అందించాల ని ఆమె కోరారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని, మొబైల్ ఫోన్ వారి చేతికి ఇచ్చినట్లయితే దాని ద్వారా పిల్లలు చాలా ప్రమాదాలు ఎదుర్కోవడం జరుగుతుందన్నారు. బాల కార్మికులు గా ఎవరైనా పనిచేస్తున్న కూడా ఆ పిల్లలను రిస్క్యూ చేసి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపరచడం జరుగుతుందన్నారు. బాల కార్మిక నిషేధ చట్ట ప్రకారం పనిలో ఉంచుకున్న యజమాని తల్లిదండ్రులపై కేసు నమోదు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జయన్న చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ ,దర్శల్లి పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ విస్తరణ అధికారిని అనూష అగ్రికల్చర్, అంగనివాడీ టీచర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి



కొత్తకోట, ఆగస్టు 11(ప్రభాత ఉదయం)జిల్లాలో రైతులు రైతు బీమా పథకానికి నమోదు చేసుకోవాలని కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి కోరారు. జిల్లా రైతులు 05.06.2025 లోపు కొత్త పట్టా పాస్ పుస్తకం వచ్చి భీమ చేసుకోని రైతులు ఏవరైనా రైతులు ఉన్నట్లయితే ఈ నెల 13వ తేదీ వరకు జిల్లా రైతులందరూ వివిధ మండల కేంద్రాలలోని వ్యవసాయ శాఖ కార్యాలయాల దగ్గర రైతు బీమా నామినేషన్ ఫారం నింపి దానికి రైతు ఆధార్ కార్డు, పాస్ బుక్,లి నామిని ఆధార్ కార్డుతో ఆయా మండలలోని రైతు వేదికల వద్ద వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు గానీ, మండల వ్యవసాయ అధికారులకు గానీ రైతులు స్వయంగా వచ్చి సంతకం చేసి ఇవ్వాలని తెలిపారు. దరఖాస్తుకు చివరి తేదీ 13 వ తేది వరకు ఉంది కాబట్టి ఇదివరకు భీమ ఉన్న రైతులు, చేసుకోవద్దని రైతు భీమా అనేది రైతు మరణిస్తే 5 లక్షలు వచ్చే పథకం. రైతుల వయసు 18-59 సంవత్సరాలు ఉన్న రైతులు అర్హులు. ఇదివరకు భీమా ఉన్న రైతులు ఏమైనా మార్పులు లిచేయించుకోవాలంటే రైతు వేదికలోకి వచ్చి చేయించు కోవచ్చని. జత చేయవలసిన పత్రాలు ఆధార్ కార్డు జిరాక్స్, రైతు పొలం పాస్ బుక్ జిరాక్స్,నామిని ఆధార్ కార్డు జిరాక్స్ లు తీసుకొని ఆయా మండల వ్యవసాయ శాఖ కార్యాలయాలలో సంప్రదించాలని రైతులను కోరారు.



## ప్రజావాణికి 43 ఫిర్యాదులు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 11(ప్రభాత ఉదయం)ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 43 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఆయిల్ పామ్ మొక్కలను నాటినజిల్లా ఉద్యాన అధికారి ఎం ఏ అక్బర్

## ఆయిల్ పామ్ పంట సాగు రైతుకు ఎంతో లాభదాయకం:

### జిల్లా ఉద్యాన అధికారి ఎం ఏ అక్బర్

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 11(ప్రభాత ఉదయం) ఆయిల్ పామ్ పంట సాగు రైతు కు ఎంతో లాభదాయకం అని జిల్లా ఉద్యాన అధికారి ఎం ఏ అక్బర్ అన్నారు. సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం జిల్లేడబండ గ్రాజిల్లా ఉద్యాన అధికారి ఎం ఏ అక్బర్ ఆయిల్ పామ్ మొక్కలను మెగా ఆయిల్‌పామ్ ప్లాంటేషన్ కార్యక్రమం లో భాగంగా రైతు దీన్నే ప్రభాకర్ రావు పొలంలో 13 ఎకరాలలో జిల్లా ఉద్యాన అధికారి ఎం ఏ అక్బర్ ఆయిల్ పామ్ మొక్కలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అత్యంత తక్కువ దిగుబడితో ఎక్కువ లాభాలు ప్రభుత్వ ప్రోత్సాహకరంతో పండించే పంట రైతులకు ఎంతో మేలు చేస్తుంది అధిక లాభాలు అందిస్తుంది అంతర్ పంటలు వేసుకోవడానికి కూడా అవకాశం ఉంటుంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గద్వాల డివిజన్ ఉద్యాన అధికారి రాజశేఖర్,ఆయిల్ పేడ్ జిల్లా ఇంచార్జి శివనాగి రెడ్డి,గద్వాల మండల ఆయిల్‌పామ్ క్షేత్రసాయి అధికారి శశిధర్ గౌడ్ ,గ్రామంలో ని రైతులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి

### వికలాంగులు మనోధైర్యంతో అత్యుత్తమ ప్రదర్శన కనబరచడం

### అభినందనీయం:కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్‌పల్లి, ఆగస్టు 11 (ప్రభాత ఉదయం) పారాస్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో వికలాంగుల క్రీడల విభాగంలో కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ కు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వారిని అభినందించారు. ఇందులో రన్నింగ్ లో పవన్ కళ్యాణ్ సిల్వర్ మెడల్, ప్రేమ్ కుమార్ కాంస్య పథకం అలాగే టి37 విభాగంలో సురేందర్ కాంస్య పథకం, టి20 విభాగంలో కె .ఆశిష్ కాంస్య పథకం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులు అయినప్పటికీ మనోధైర్యంతో ముందుకెళ్లి అత్యుత్తమ ప్రదర్శన కనబరచడం ఆనందించదగ్గ విషయమని, తల్లిదండ్రులు కూడా క్రీడల విభాగంలో పిల్లల్ని ప్రోత్సహిస్తే దేశానికి మంచి పేరు తీసుకువస్తారని, క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు వారి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, ఇప్పటికే కూకట్ పల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో క్రీడలకు సంబంధించి షటిల్ కోర్టులు, ఇండోర్ స్టేడియంలు ఇలా ఏర్పాట్లు చేశామని వీటిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలిపారు.

# మీరు పిల్లాపాపలతో చల్లంగా ఉండాలి







**- హెల్మెంట్ ధరించని వారికి రాఖీ కట్టిన మహిళా పోలీసులు.**

**- రోడ్డు నిబంధనలపై తగు సూచనలు, సలహాలు.**

**- బాలాపూర్ సిఐ సుధాకర్ నేతృత్వంలో రక్షాబంధన్ కార్యక్రమం**

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 11(ప్రభాత ఉదయం): మీరు ఇంటికి పోవాలి పిల్లాపాపలతో చక్కగా ఉండాలి అంటూ రాచకొండ పోలీసులు రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాఖీ పండుగ సందర్భంగా బడంగ్పేట్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ పోలీస్ స్టేషన్ సిఐ సుధాకర్ నేతృత్వంలో ప్రధాన రహదారులపై పోలీసులు మహిళా పోలీసులు రోడ్డు భద్రత పాటించాలంటూ ద్విచక్ర వాహనదారులకు దిశా దశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మహిళా పోలీసులు హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపే వారికి రాఖి కడుతూ నేటి నుంచి కచ్చితంగా హెల్మెట్ ధరిస్తూ ప్రయాణం చేయాలని మీరు మీ ఇంటి పిల్లలు నిండు నూరేళ్లు చల్లంగా జీవించాలంటూ మహిళా పోలీసులు వారిని ఆప్యాయంగా సోదరీబావంతో వారికి తగిన రోడ్డు భద్రత సూచనలు సలహాలు ఇచ్చి ఇంటికి పంపారు. మీరు భద్రంగా ఉండాలి, మీరు చల్లంగా ఉండాలి, ఇంటికి చక్కగా చేరాలి అంటూ రక్షాబంధన్ పురస్కరించుకొని రాచకొండ పోలీసులు ద్విచక్ర వాహనదారులు మహిళా కానిస్టేబుల్ లతో హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తున్న వందలాదిమంది మోటార్ సైకిల్ నడుపుతూ వెళ్తున్న వాహనదారులకు రాఖీ కడుతూ మీరు ఈ సంవత్సరం అంతా మీ ప్రయాణాల్లో హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని వారికి తగిన సూచనలు చేస్తూ రాఖీని కట్టడం చూసిన ఇతర వాహనాల్లో వెళ్తున్న ప్రయాణికులు రాచకొండ పోలీసుల తీరును అభినందించారు. ఈ సంవత్సరం రాచకొండ కమిషనరేట్, బడంగ్పేట్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో స్థానిక సిఐ సుధాకర్ ఆధ్వర్యంలో ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు . ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన రావడం జరిగింది. సీఐ సుధాకర్ తన తోటి మహిళా కానిస్టేబుల్ తో పాటు ఇతర కానిస్టేబుల్ లను భారీగా ప్రధాన రహదారులపై పోలీస్ స్టేషన్ లిమిట్లో ద్విచక్ర వాహనాలను హెల్మెట్ లేకుండా ప్రయాణించే వారిపై ప్రత్యేక దృష్టి సారించి వారిని ఎక్కడికక్కడ నిలిపివేసి తగిన సూచనలు మునుముందు జరిగే ప్రమాదగంటికలు తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్న వారి సంఖ్య ఆయా కుటుంబాల్లో ఏర్పడుతున్న ఇబ్బందుల గురించి ఒక్కొక్కరికి ఒక్కొక్క కానిస్టేబుల్ కౌన్సిలింగ్ ఇచ్చి రాఖీ కడుతూ వారిని ఇంటికి పంపించడం జరిగింది. ఈ మధ్యకాలంలో రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యంగా రాష్ట్ర రాజధాని నగర శివారు ప్రాంతాలైన రాచకొండ కమిషనరేట్ సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ప్రధాన జాతీయ రహదారులతో పాటు సాదాసీదా రోడ్లపై కూడా అత్యధికంగా స్పీడుతో వెళ్తూ ద్విచక్ర వాహనాలు నడుపుతున్న అనేకమంది అక్కడికక్కడే మరణిస్తుండగా మరి కొంతమంది ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణిస్తున్నారు. ఇలా మరణిస్తున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతున్న తాము రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పోలీస్ శాఖ ద్వారా హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తున్న వాహనదారులకు చాలాన్లు రాస్తున్న అత్యధిక శాతం మందిలో మార్పు మాత్రం కనిపించడం లేదని పోలీసు ఉన్నతాధికారులు అభిప్రాయపడుతున్నారు. అందులో భాగంగానే రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు తాము వినూత్న రీతిలో ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారిని ఆపి వారికి రోడ్డు భద్రత వారి కుటుంబాల భద్రత అదృష్ట వారికి తగిన సూచనలు సలహాలు వివరిస్తూ మహిళా పోలీసులతో ఈ రక్షాబంధన్ కార్యక్రమాన్ని ప్రధాన రహదారులపై నిర్వహించడం జరిగిందని పోలీసు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి తమ పై స్థాయి అధికారులతో పాటు కిందిస్థాయి అధికారులు సామాన్య ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని ఈ కార్యక్రమాన్ని చూసిన వాహనదారులు ఇక ముందు నుంచైనా ఇంటి నుంచి హెల్మెట్ ధరించి తమ విధులకు హాజరు కావాలని, తిరిగి వెళ్లే సమయంలో కూడా హెల్మెట్ ధరించి ఇంటికి క్షేమంగా చేరి తమ పిల్లాపాపలతో కుటుంబాలతో సుదీర్ఘకాలం జీవించాలని పోలీసు అధికారులు అభిప్రాయపడ్డారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.**

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 11(ప్రభాత వార్త): ఆగష్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, అధికారులు సమన్వయంతో పని చేస్తూ అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్ల పై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... కొంగరకలాన్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవన ఆవరణలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో వి.ఐ.పిలు, అధికారులు,



పంద్రాగస్టు ఏర్పాట్లపై సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సి నారాయణ రెడ్డి

మీడియా, ఇతరులకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు. త్రాగునీరు,పారిశుధ్య ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్య అతిధి సందేశం రూపొందించేందుకు ఆయా శాఖలు సాధించిన ప్రగతి నివేదికలు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారికి పంపించాలని తెలిపారు. వేడుకలకు వచ్చే అతిథికి పోలీసు గౌరవ వందనంతో పాటు వేడుకలలో పోలీసు బందో బస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు.వేదికను ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డి.ఈ.ఓ.ను ఆదేశించారు. వేడుకల్లో శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వేడుకల ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, కె. శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, కలెక్టరేట్ ఏ.ఓ సునీల్ కుమార్, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ.కృష్ణారెడ్డి, జిల్లా అధికారులు, పోలీసు శాఖ అధికారులు, అగ్నిమాపక శాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణ కోసం కృషి చేయాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 11(ప్రభాత ఉదయం) నులిపురుగుల నివారణతో ఎన్నో ఆరోగ్య సమస్యలు పరిష్కారం అవుతాయని, ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరూ ఆల్బెండొజాల్ మాత్రలు ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో వేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు.జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని గద్వాల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని విద్యార్థులకు మాత్రలు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నులిపురుగుల కారణాలవల్ల పిల్లల ఎదుగుదలలో ఎన్నో సమస్యలు తలెత్తుతాయన్నారు. దీని నివారణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 11వ తేదీన (నేషనల్ డి వార్మింగ్ డే) నిర్వహిస్తుందన్నారు. ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల పిల్లలందరికీ నులిపురుగుల నివారణ కోసం అల్బెండజాల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ప్రభావితం చేసే నులిపురుగులను నివారించడానికి




ఆల్బెండజోల్ మాత్ర తీసుకోవడం అవసరమన్నారు. విద్యార్థులు ఈ రోజు మాత్రలు వేసుకొని వారికి తిరిగి 18వ తేదీన మళ్లీ అందజేస్తారని తెలిపారు. అనారోగ్య కారణాలవల్ల ఎదుగుదల సమస్యలు తలపుతాయని, భారత పౌరులు ఆరోగ్యంగా ఉంటేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రస్తుతం వర్షాకాలం కాబట్టి సీజనల్ వ్యాధులు ప్రభలకుండ జాగ్రత్తలు వహించాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహిస్తూ నిల్వ నీటిని తొలగిస్తూ డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధుల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.గత సంవత్సరం పాఠశాలలో 10వ తరగతి ఫలితాల్లో మంచి ప్రగతి సాధించి ు గద్వాల జిల్లా స్థాయిలో 32వ స్థానంలో నుండి 26వ స్థానానికి ఎగబాకిందని,10.36% వృద్ధితో 91.74% ఉత్తీర్ణత సాధించామని తెలిపారు.ఈసారి కూడా విద్యార్థులు బాగా చదివి ఉత్తీర్ణత శాతం మరింత మెరుగుపరచాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలలో అందరూ విధిగా యూనిఫాం ధరించాలనీ,అది కులం,మతం, ఆర్థిక స్థాయి అన్న భేదాలను తొలగించి సమానత్వాన్ని తీసుకువస్తుందని పేర్కొన్నారు. గత సంవత్సరం పదవ తరగతిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులు , వారి తల్లిదండ్రులకు సర్టిఫికెట్లు, మిమెంటోలు అందజేసినట్లు గుర్తుచేస్తూ,ఈ సంవత్సరం కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించే వారికి గణతంత్ర దినోత్సవం వేడుకలలో ఘనంగా సన్మానిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సిద్దప్ప, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సంధ్య కిరణ్మయి, ప్రోగ్రామ్ ఆఫీసర్ రిజ్వాన, మెడికల్ ఆఫీసర్లు, పాఠశాల హెచ్ఎం జహురుద్దీన్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్ని విభాగాల్లో రాణించాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 11 ( ప్రభాత ఉదయం)చదువుతో పాటు ప్రతి విద్యార్థి క్రీడలు, సాంస్కృతిక రంగాల్లోనూ ప్రతిభ చూపుతూ, అన్ని విభాగాల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని బాలభవన్‌లో ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన “దేశభక్తిని చాటుదాం” కార్యక్రమంలో గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను వెలికితీయడంలో ప్రజా నాట్యమండలి చేపట్టిన ఈ కార్యక్రమం ఆదర్శనీయం అని పేర్కొన్నారు. సెల్‌ఫోన్ వాడకం లాభనష్టాలు,గ్రామీణ జీవనం,మాదకద్రవ్యాల నివారణ వంటి సమాజానికి అవసరమైన అంశాలపై పోటీలను నిర్వహించడం విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడంలో కీలకమని ఆయన అన్నారు. బాలభవన్‌లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నేర్చుకొని వివిధ వేదికలపై ప్రదర్శనలు ఇచ్చి గద్వాలకు పేరు తెస్తున్నారని పేర్కొన్నారు. తాను ఎంత





బిజీగా ఉన్నా కూడా విద్యార్థులతో సమయం గడిపేందుకు ఈ కార్యక్రమానికి వచ్చానని చెప్పారు. భవిష్యత్తులో స్వాతంత్ర్య దినోత్సవం,రిపబ్లిక్ డే వంటి వేడుకల సందర్భాల్లో ఇలాంటి కార్యక్రమాలకు ప్రభుత్వం తరపున సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. చదువుతో పాటు ప్రతి విద్యార్థి క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో కూడా రాణించాలని సూచించారు. గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ,ప్రజా నాట్యమండలి కమ్యూనిస్టు భావజాలంతో మాత్రమే కార్యక్రమాలు చేస్తుందని అనుకున్నప్పటికీ, ఇలాంటి స్ఫూర్తిదాయకమైన, విద్యార్థులకు ఉపయోగకరమైన కార్యక్రమాలు కూడా నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు. సెల్‌ఫోన్ అధిక వాడకం వల్ల మానవ సంబంధాలు తగ్గిపోతున్నాయని, విద్యార్థులు మంచిది%-%చెడ్డిదీ ఏంటో గుర్తించే సామర్థ్యం పెంపొందించుకోవాలని సూచించారు.




స్వామీ బోదమయానంద మహారాజ్ (ఛైర్మన్, రామకృష్ణ మఠం)

# విద్యార్థులు ఏకాగ్రతను పెంచుకోవాలి

**స్వామీ బోదమయానంద మహారాజ్ (ఛైర్మన్, రామకృష్ణ మఠం)**

**సోషల్ వాయిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనగామ విద్యార్థులకు స్వామీజీ**

**“వ్యక్తిత్వ వికాసం - దేశ నిర్మాణం”**

జనగామ, ఆగష్టు 11(ప్రభాత ఉదయం): జిల్లా కేంద్రంలో సోషల్ వాయిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఏకశిల పబ్లిక్ స్కూల్ నందు మంగళంపల్లి రాజు అధ్యక్షతన విద్యార్థులకు “వ్యక్తిత్వ వికాసం - దేశ నిర్మాణం” కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్య అతిథులుగా హైదరాబాద్ రామకృష్ణ మఠం అధ్యక్షులు బోదమయానంద మహారాజ్, స్వామీ వివేకానంద సేవాసమితి కో ఆర్డినేటర్ సూర్య ప్రకాష్, సోషల్ వాయిస్ ఫౌండేషన్ డైరెక్టర్ దేవి ప్రసాద్ పాల్గొన్నారు. స్వామీజీ మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతను, ఆత్మవిశ్వాసాన్ని , ధైర్యాన్ని, ఐక్యతను, నాయకత్వ పటిమను పెంపొందించుకోవాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సోషల్ వాయిస్ ఫౌండేషన్ సభ్యులు తుంగ కౌశిక్, నీలం శ్రీకాంత్, ఏకశిల పబ్లిక్ స్కూల్ ప్రతినిధులు రామక్రిష్ణ, రమేష్, చంద్రమౌళి మొదలగు వారు పాల్గొన్నారు..



కస్తూర్బా పాఠశాల ను తనిఖీలో కూరగాయలను పారిశీలిస్తున్న ఎమ్మెల్యే

# కస్తూర్బా పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

**తీజ్ పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ..**

జనగామ, ఆగష్టు 11(ప్రభాత ఉదయం): జిల్లా లోని పాలకుర్తి మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) ని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.. పాఠశాల బోధన, భోజన వసతులు, హాస్టల్ నిర్వహణ, శుభ్రత, విద్యార్థినుల హాజరు తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థినుల అభ్యాసం, సౌకర్యాలపై అధ్యాపకులతో చర్చించి, ఎలాంటి సమస్యలు ఉన్నా తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.సందర్శన సందర్భంగా పాఠశాలలో గిరిజన విద్యార్థినులు జరుపుతున్న తీజ్ పండుగ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. విద్యార్థినులు అలంకరించిన బతుకమ్మను ఎత్తుకుని వారితో కలిసి పాటలు పాడుతూ, పండుగ ఉత్సాహాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థినులతో మాట్లాడుతూ, చదువుతో పాటు సాంప్రదాయాలు, పండుగలు కూడా మన సంస్కృతిలో ముఖ్యమైన భాగమని ప్రోత్సహించారు..అలాగే, జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న “నేషనల్ డి - వర్మింగ్ డే” కార్యక్రమం భాగంగా విద్యార్థినులకు క్రమం తప్పకుండా కృమినాశక మందులు (డి - వర్మింగ్ టాబ్లెట్స్) తీసుకోవడం వల్ల ఆనారోగ్య సమస్యలు రాకుండా ఉంటుందని అవగాహన కల్పించారు. అనంతరం ఆమె స్వయంగా విద్యార్థినులకు మందులు వేసి, ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలంటూ సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్లు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే సందర్శనతో విద్యార్థినులు ఆనందం వ్యక్తం చేశారు..



# జాతీయస్థాయి కరాటే పోటీలలో బంగారు పతకం సాధించిన కొత్తకోట విద్యార్థులు

కొత్తకోట, ఆగస్టు 11(ప్రభాత ఉదయం)మహబూబ్ నగర్ పట్టణంలోని రోజ్ గార్డెన్ లో నిర్వహించిన నాల్గవ జాతీయస్థాయి కరాటే పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో కొత్తకోటకు చెందిన గాడ్స్ ఆన్ వారియర్స్ షోతో ఖాన్ కరాటే అకాడమీ కి చెందిన విద్యార్థిని పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించారు. వీరిలో కథస్ విభాగంలో అండర్ 06 సంవత్సరాల విభాగంలో రుకయ్య బంగారు పతకం అండర్ 10 సంవత్సరాల బాలికల విభాగంలో మధిహా కైకశ బంగారు పతకం అండర్ 10 సంవత్సరాల బాలుర విభాగంలో పవన్ కుమార్ బంగారు పతకం,కుమిటే అండర్ 10 ఇయర్స్ విభాగంలో భరత్, కార్తికేయ యాదవ్, సిద్ధు, బంగారు పథకాలు సాధించారు అదేవిధంగా బాలికల విభాగంలో 12 ఇయర్స్ విభాగంలో ఉమేరా బంగారు పతకంసాధించారు. అని క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబీ గారు తెలిపారులను గెలుపొందిన విద్యార్థులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా బతకాలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు వారు మాట్లాడుతూ చిన్నతనం నుంచే కరాటే నేర్చుకోవడం వల్ల శారీరికంగా మానసికంగా ఎంతో దృఢత్వంతో ఉంటారని విద్యార్థులను తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తెలియజేశారు ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులను అభినందించారు వీరితోపాటు లి లిక్లబ్ డిప్యూటీ ఫౌండర్స్ సీనియర్ కరాటే మాస్టర్ హరీష్ యాదవ్ జాఫర్ సాదిక్ ఇంతియాజ్ను విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. “RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733